మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు..

- మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ
- అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం



**దేవరకద్ర,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను దక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కు మార్, అళహరి రామకృష్ణ, ఈఓ. శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా సమీకృత కలెక్టర్, పోలీస్ కార్యాలయాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహేంద్రనాథ్ చౌరస్తా (కొల్లాపూర్ చౌరస్తా) దగ్గర కొత్తగా నిర్మించిన నూతన జిల్లా సమీకృత కలెక్టర్, పోలీస్ కార్యాలయ పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ చేపడుతున్న పనులను సదరు కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను 5 నుంచి 10 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రి నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించి కార్యాలయాలను ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమీకృత కలెక్టర్ కార్యాలయ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## కలెకరేట్ ప్రాంగణంలో ఘనంగా బసవ జయంతి

### పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరు. ఆయన సమాజంలో కుల, వర్ణ, లింగ భేదాలు లేవని, అందరం సమానమేనని సుమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారని కలెక్టరేట్‌లో ప్రజావాణి హాల్‌లో బసవేశ్వర జయంతి సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ అన్నారు. కలెక్టరేట్‌లో ప్రజావాణి హాల్‌లో బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవానికి నారాయణపేట ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. బసవేశ్వరుడిని బసవన్న, బసవడు, విశ్వగురు అని పిలుస్తారన్నారు. సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది అన్నారు. 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా చేరి, అతని భాండాగారానికి ప్రధాన అధికారియై భండారి బసవడుగ సంప్రదాయమే అనంతర కాలంలో లింగాయుల ధర్మంగా స్థిరపడిందన్నారు. పాల్కురికి సోమనాథుడు తెలుగులో బసవపురాణం రాశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంత్ మిత్తల్, బిసి సంక్షేమ అధికారి కృష్ణమాచారి, ఎస్సీ సంక్షేమ అధికారి కన్యాకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## మహాత్మ బసవేశ్వరుడి ఆలోచన విధానాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకుని ముందుకు సాగాలి..

### వనపర్తిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మహాత్మ బసవేశ్వరుడి ఆలోచన విధానాలను ప్రతి ఒక్కరు అలవర్చుకుని ముందుకు సాగాలని వనపర్తి జిలాకల కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా ఐడీఓసీలో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు కుల మతా, వర్గ, లింగ విభేదం లేకుండా అందరు సమానేనని చాటి చెప్పిన మహనీయుడు అని ఆయన చూపిన బాటలోనే మనం కూడా నడవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ వెల్ఫేర్ డిప్యార్టమెంట్ అధజకారి అనిల్ ప్రకాష్, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు ఉల్లెం సంతోష్ వాలె, నవీన్ కుమార్, గాజుల శరత్, ప్రధాన కార్యదర్శి శరభ, లింగం. కోశాధికారి విజయ్ కుమార్, వీరశైవ, లింగాయత్ పెద్దలు రవి కుమార్, నాగిశెట్టి మల్లికార్జున్, శివ ప్రసాద్, చలపతి, ఇతర సమాజం సభ్యులు పాల్గొన్నారు.



మహాత్మ బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా అధికారులు

## శ్రీ బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్23 ప్రభాతవార్త :** బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఎస్పీ వెంకటేశ్వర్లు బసవేశ్వర స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ బసవేశ్వర స్వామి సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది అన్నారు. లింగాయుత ధర్మం స్థాపించారని, చిన్నవయసులోనే శైవపురాణ గాథలను అవగతం చేసుకుని రాజ్య పాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూ వచనా సాహిత్యంతో ప్రజలందరిని కుల మతా కలతీతంగా ఏకం చేశారన్నారు. బోధనలోని సమదృష్టితో ఎందరినో ఆకర్షించి వీరశైవ మతానికి పట్టం కట్టిన బసవేశ్వరస్వామి ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి తెలుగు రాష్ట్రాలలో వ్యాప్తి చెందడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, సిఐ రవిబాబు, ఎస్బీఎం రామ్‌లాల్, ఆలయ కమిటి పెద్దలు బుసయ్య, బాల్‌లింగం, జగదీష్, సంఘం బసప్ప, జయప్రకాష్, వినోద్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ



ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

# పనిని మించిన దైవం లేదు..!

- కుల, వర్ణ భేదాలను లింగ వివక్షను వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు
- సమైక్య రాష్ట్రంలో మహనీయుల జయంతులే జరపలేదు
- బసవేశ్వరుడి జయంతి సందర్భంగా ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జ్ఞానమే గురువని, దేహమే దేవాలయమని, పనిని మించిన దైవం లేదని, కష్టాన్ని మించిన భక్తి లేదంటూ చేసే పనిలో దేవుడని చూసే మార్గాన్ని చూపించే కాయకమే కైలాసం అనే కొత్త ఒరడికి బసవేశ్వరుడు నాంది పలికారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బసవేశ్వరుని 890వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టులో ఉన్న శ్రీ బసవేశ్వర విగ్రహానికి మంతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో గొప్ప మార్పుకు నాంది బసవేశ్వరుడని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. నేటి మన పార్లమెంటరీ వ్యవస్థతో సమానమైన అనుభవ మంటపాన్ని బసవేశ్వరుడు ఆనాడే స్థాపించాడన్నారు. దేశం ఎలా ముందుకు నడవాలో ఆ మహనీయుడు మార్గం నిర్దేశం చేశాడన్నారు. మనిషి ఎలా జీవించాలి? మానవధర్మం ఏమిటి? అనే విషయాలను ఆనాడే బసవేశ్వరుడు స్పష్టంగా తెలియజేశారని, మహిళలు, పిల్లలకు ఎలాంటి హక్కులు ఉండాలి? కుల నిర్మూలన జరగాలిన, మనిషి మనిషిగా జీవించాలని జాతికి గొప్ప సందేశాన్నిచ్చారన్నారు. గతంలో ఏ మహనీయుల జయంతిని అప్పటి ప్రభుత్వాలు అధికారికంగా జరపలేదని, సీఎం కెసిఆర్ బసవేశ్వరుని జయంతిని అధికారికంగా జరిపేందుకు ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, ట్యాంక్ బండ్‌పై బసవేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా బసవ జయంతిని అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు. మహనీయుల పేరుపై కోకాపేటలో రూ. 100 కోట్ల విలువైన భూములను కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాద్‌తో పాటు, మహబూబ్‌నగర్‌లో కూడా బసవ భవన్ నిర్మించామన్నారు. కార్యక్రమంలో సంగీత నాటక రంగ కార్పోరేషన్ మాజీచైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్మన్ కెకె నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, పార్టీ నాయకులు కెఎస్ రవికుమార్, విఠల్‌రెడ్డి, తిరుమల వెంకటేష్, బిసి సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, జిల్లా వీరశైవ సమాజం నాయకులు వజ్రలింగం, పోకల శివుడు, శంకర్‌లింగం, కొండా శరవణ్ణ, పోకల నాగభూషణం, శ్రీశైలం తదితరులు పాల్గొని బసవేశ్వరునికి ఘనంగా నివాళులర్పించారు.



బసవేశ్వరుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** సమతావాది, సంఘ సంస్కర్త గొప్ప వ్యక్తి అయిన శ్రీమహాత్మా బసవేశ్వరుడికి తెలంగాణ ప్రభుత్వం గౌరవించి ప్రత్యేక స్థానం కల్పించిందని జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమహాత్మా బసవేశ్వర 890వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్‌కుమార్, సంఘ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో కులస్తులు మాత్రమే జయంతిని జరుపుకుంటున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో అందరికి సమానంగా ఆయన సేవలను గుర్తించి అధికారికంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని, 12వ శతాబ్దంలోనే మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించిన మహా వ్యక్తిగా కొలవబడే బసవేశ్వరుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరని, ఆయన 1134సంవత్సరంలో కర్ణాటక బాగేవాడిలో జన్మించి బసవన్న, బసవుడు, విశ్వగురు అని పిలుస్తారని సమాజంలో కులవ్యవస్థను వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాదిగా, ఆ కాలంలోనే ముఖ్యంగా మహిళల కోసం సమాజంలో సమాన స్థానం ఉండాలని కృషి చేశరని గొప్ప సంఘసంస్కర్త వారిజీవితం మనందరికి కూడా ఆదర్శంగా ఉండి వారి స్ఫూర్తిని స్మరించుకుంటూ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్‌కుమార్, శ్రీ మహాత్మా బసవేశ్వర 890వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘమైన అట్టడుగు వర్గాల వారికి సేవచేసి, స్త్రీకి సగభాగం అనే అతడిని ఆదర్శంగా తీసుకోవాలని, జిల్లాలో ప్రధాన రహదారి పక్కన బసవేశ్వరుడి విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని నీలప్ప, ఆనంద్, బసవేశ్వర సంఘ సభ్యులు కోరారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు బసవేశ్వరుడి చిత్రపటాన్ని జిల్లా కలెక్టర్‌కు బహూకరించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, డిపిఆర్ఓ చెన్నమ, సూపరింటెండెంట్‌లు రాజు, మదన్‌మోహన్, శ్రీనివాస్, కార్యాలయ సిభండి తదితరులు పాల్గొన్నారు.



బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## రాయితీలను మాదిగలను అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలి..

### ఢిల్లీలో తెలంగాణ అధికార ప్రతినిధి డా.మంద జగన్నాథం..

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మాదిగ జాతి హక్కులకై ప్రతి ఒక్కరు నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఎంతైన ఉందని, మాదిగలకు రాజ్యాంబద్ధంగా రావాల్సిన అనేక రాయితీలను రాజకీయ అవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీలో అధికార ప్రతినిధి డా.మంద జగన్నాధం పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్ మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంద జగన్నాధం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాదిగలు భారతదేశం ఆది జాంబవ వారసులు, ఆదిమ జాతులలో ఒకరు అని దేశంలోని షెడ్యూల్ కులాలు అన్నింటిలో అత్యధిక జనాభ కలిగిన 3వ కులంగా మాదిగలు ఉన్నారని, చర్మకార వృత్తిలో అత్యంత నైపుణ్యం కలిగిన మాదిగలను తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలోని 90లక్షల జనాభ కలిగి ఉన్నారని, షెడ్యూల్ కులంలో అత్యధికం జనాభ కలిగిన మాదిగలు ఇంకా రాజ్యాంగబద్ధంగా రావాల్సిన అనేక ప్రయోజనాలను పొందలేక పోతున్నారని ఆయన అన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌లో తమ వాటాకై గత మూడు దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నామని, మాదిగ సమాజిక నేపథ్యం నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన అధికారులు, రాజకీయ నాయకులు మాదిగ జాతి అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న మాదిగ నాయకులు, మాదిగ జాతి కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, వివిధ రాజకీయ పార్టీల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న మాదిగ నాయకులకు రాజకీయ పార్టీలు ప్రథమ ప్రాధన్యత కల్పించాలని, ప్రతి మాదిగ కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులను రద్దు ఖర్చు చేయాలని, ప్రతి గ్రామంలో మాదిగ భవనాలు నిర్మించడంతో పాటు జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రామ్ కళాభవనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కేంద్రంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయడంతో పాటు మాదిగ కళాకారులకు ప్రభుత్వం వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ కు నిధులు తప్పనిసరిగా కేటాయించాలని ఎస్సీ కార్పోరేషన్ నుండి గ్రామాల్లో ఉన్న యువతీ, యువకులకు జీవనోపాధి కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రిటైర్డ్ హెడ్‌పోస్ట్ మాస్టర్ గంధం గట్టయ్య, స్వాగత ఉపన్యాసకులుగ మాజీ జడ్పీటీసీ గంధం వెంకటస్వామి బాధ్యత నిర్వహించారు. కార్యక్రమంలో అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులు, నిర్వాహకులు గొర్ల బాలరాం, తగవుల వెంకటస్వామి. ఎస్ఆర్ ప్రేమయ్య, సింగిరెడ్డి పరమేశ్వర్, కోళ్ల వెంకటేష్, గంధం నాగరాజు, రాసమోని సత్యమ్మ, ముప్పవరపు పురుషోత్తం, అర్జునయ్య, డీలర్ నాగరాజు, ముప్పవరపు సురేష్, రాసమోని శ్రీనివాసులు, కేశపాగచెన్నకేశవులు, శివశంకర్, తదితరులు ఉన్నారు.




సమ్మేళనంలో మాట్లాడుతున్న మంద జగన్నాధం



కార్యకర్తలను సన్మానిస్తున్న మంద జగన్నాధం

### తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

## బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం..

### ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మూసపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని అచ్చాయపల్లి స్టేజి సమీపంలో విభాసీడ్స్ దగ్గర మూసాపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆదివారం ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందు కలిసి కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నాయని తెలిపారు. మూసపేట మండలంలో చెక్‌డ్యాంలు కట్టుకున్నామని రైతులకు వ్యవసాయానికి నీరు పుష్కలంగా అందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచాక మూసపేట నూతన మండలంగా ఏర్పాటు చేశామని అలాగే తండాలు, నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పడ్డాయని తెలిపారు. నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష 1,0116 అందిస్తున్నామని తెలిపారు. రైతులకు పెట్టుబడి సహాయం రైతుబంధు పథకం అందిస్తున్నామని, అలాగే దళితులకు దళిత బంధుపథకం ద్వారా 10 లక్షల రూపాయలు అందించామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మూడోసారి అత్యధిక మెజార్టీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా దేవరకద్ర నియోజకవర్గం నుంచి మూసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని తెలిపారు. అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే మాజీమంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్రంలో రైతుల మరణిస్తే ఆ రైతు కుటుంబానికి రైతుభీమా పథకం ద్వారా ఐదులక్షలు అందించి ఆ కుటుంబానికి భరోసానిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ నియంత పాలన సాగుతుందని రానున్న ఎన్నికలలో కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ చక్రం తిప్పుతుందని తెలిపారు. అనంతరం మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎలాంటి నిధులు కేటాయిస్తలేదని రాష్ట్ర నిధులతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, అనంతరం ఆత్మీయ - మిగతా3లో..



ఆత్మీయ సమ్మేళనానికి ఎద్దుల బండిపై వస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

## బూత్ కమిటీ ద్వారా ఎంతో ఉపయోగపడుతుంది..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని కుమ్మరి వీధి బూత్ నెంబర్ 142లో బూత్ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో 142 బూత్ కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ కమిటీ ఇంచార్జ్‌గా జిల్లా బీజేపీ కార్యదర్శి బి.పరుశురాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బూత్ కమిటీ ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిత్తూర్ ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, బీజేపీ సీనియర్ నాయకులు బి.కొండన్న, ఎస్.శ్రీని వాసులు, ఎన్.రవి, నరేందర్, బూత్ అధ్యక్షుడు జి.లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎల్.బాల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఛలో పాలమూరు నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి...

**అమరచింత,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** అమరచింత మండల గ్రామాల్లోని కార్యకర్తలు, నిరుద్యోగులు ఈనెల 25న పాలమూరులో నిర్వహించబోయే నిరుద్యోగ మార్చ్ ని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కురవ హరీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వల్ల రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగ యువకులు జీవితాలు ప్రశ్నార్ధకంగా మారాయి అని అన్నారు. వారి తరుపున రాష్ట్ర బీజేపీశాఖ పోరాటానికి పిలుపునిచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి పలు రకాల డిమాండ్‌లు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కేటీఆర్ ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ నీ పూర్తి ప్రక్షాళన చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ లీకేజీ కి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల కోసం ఏర్పాటు చేసిన ఈ నిరుద్యోగ మార్చ్ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు.

## జనం కోసం గోపాల్‌రెడ్డి పోరాటం ఆదర్శప్రాయం..

**అమరచింత,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రజల కోసం కామ్రేడ్ ఎన్.గోపాల్ రెడ్డి పోరాటం భవిష్యత్తు తరాలకు ఆదర్శ ప్రాయమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్‌లు కొనియాడారు. ఆదివారం అమరచింత మండలం కొంకనోనిపల్లిలో ఆయన స్మారక స్థూపం వద్ద 7వ వర్ధంతి సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పోరాటం ఫలితంగా గ్రామంలో 15మందికి ప్రభుత్వ భూమి పట్టాలు వచ్చాయని. పలువురికి ఇళ్ల స్థలాలు దక్కాయన్నారు. వార్డు మెంబర్‌గా ప్రజలకు సేవలందించారని. కొనసాగింపుగా ఆయన భార్య వార్డు మెంబర్ గా గెలిచి పని చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం పనిచేసే వారు జనం గుండెల్లో ఉంటారని అన్నారు. కమ్యూనిస్టుగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి, కృష్ణయ్య, బాలరాజు,వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..



**వనపర్తి రూరల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని వెంకటాపురం గ్రామంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు ఎద్దుల దేవేందర్ నాయుడు, వనపర్తి బీజేపీ మండల అధ్యక్షుడు కందిరీగతాండ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బూత్ స్వశక్తి అభియాన్ కమిటీని వెంకటాపురం గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర బీజేపీ పార్టీ తెలంగాణ ప్రభుత్వ పనితీరు ద్వారా నిరుద్యోగులకు జరిగిన అన్యాయాల మీద, పేపర్ లీకేజీలు, అనేక రకాల పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్ అయినటువంటి బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈనెల 25న మహబూబ్‌నగర్ లో మధ్యాహ్నం 3గంటలకు జరిగే నిరుద్యోగ మార్చ్ కార్యక్రామానికి వెంకటాపురం నిరుద్యోగులలు నిరుద్యోగ మార్చి కార్యక్రమానికి పెద్దఎత్తున కదలిరావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, అంకూర్ గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జ్ రాజేందర్, 82వ బూత్ స్వశక్తి కిరణ్, అధ్యక్షుడు రంజిత్ కుమార్ రెడ్డి, నరేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## త్రైతగ్రంథ ప్రదర్శన

**మక్తల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** త్రైతసిద్ధాత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదికకు చెందిన మక్తల్ కమిటి వారి ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం సాంద్ర సింధు వేదం సారాంశ గ్రంథాలను ప్రచారం చేశారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మాట్లాడుతూ రచించిన ఆధ్యా త్మిక త్రైవ సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరాలు తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందన్నారు. భగవద్గీతలో ని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి ప్రజల మధ్య లో ఉన్న అసమాతనలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒకడేనని ప్రజలలో దైవభక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటి అధ్యక్షుడు సభ్యులు ఈశ్వరయ్య, కృష్ణయ్య, ఉట్కూర్ గోపాల్, రమే ష్,సుధాకర్,ఎడివెల్లి బాలనరసింహులు,లక్ష్మి,విజయలక్ష్మి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రాగనే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ

**-జిల్లెల్ల గ్రామంలోయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా హత్ సే హత్ జోడో కార్యక్రమం**

**కల్వకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రవి, శ్రీహరిల ఆధ్వర్యంలో గ్రామంలో హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హత్ సే హత్ జోడో కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, జాబ్ క్యాలెండర్, సిలిండర్ రూ.500కే ఇస్తామని తెలిపారు. అమరుల బలిదానం మీద అధికారంలోకి వచ్చినటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వ హామీలన్ని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ ఇచ్చి ఈ ప్రాంతానికి నీరందించకుండా ఎండబెట్టారన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్‌గౌడ్, బాలరాజు, జంగయ్యగౌడ్, పాండుగౌడ్, గోపాల్, సైదులుయాదవ్, సుదర్శన్, ఆంజనేయులు, ప్రేమ్, గ్రామస్తులు సాయి, మహేష్, శివసాయి, నితిన్, జంగయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.



# ఘనంగా మహాత్మా బసవేశ్వర 890వ జయంతి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ మహాత్మా బసవేశ్వరస్వామి జయంతి నేపథ్యంలో సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర స్వామి సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాదని అన్నారు. లింగాయత ధర్మం స్థాపించారని, చిన్నవయసులోనే శైవపురాణ గాథలను అవగతం చేసుకుని, రాజ్యపాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూ వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేసారన్నారు. బోధనలలోని సమదృష్టితో ఎందరినో ఆకర్షించి, వీరశైవ మతానికి పట్టం కట్టిన బసవేశ్వర స్వామి ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి తెలుగు రాష్ట్రాలలో వ్యాప్తి చెందడం జరిగిందన్నారు. కులవివక్ష, వర్ణ విభేదాలను రూపుమాపిన విధానాలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్బీ ఎస్సై వెంకటయ్య, ఆర్ఎస్సై బాలచందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ధరూర్‌లో...**

మండల కేంద్రంలోని శివాల యంలో 890వ శ్రీశ్రీ శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. డిఆర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో కుల వ్య వస్థను వర్గ భేదాలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది శ్రీ బసవేశ్వర మహారాజ్ శివుడంటే సంస్కరణా భిలాషి, శివుడంటే సర్వప్రాణి హితైషి, శివుని దృష్టిలో అంతా సర్వసమానత్వమే శివభక్తులందరు ఒకటే అన్నారు. అందరు కలిసి కట్టుగా శివుణ్ణి ఆరాధించాలని, భువిలో గురుడే శివుడు, జంగమ దేవర మోక్షకారుడు, ఇవన్ని బసవ పురాణంలో సోమనాథుడు చెప్పిన బసవేశ్వరుని పలుకులు, బసవే శ్వరుడి ప్రతి పలుకూ లోకానికి ఉపనిషద్వాక్యమైంది. అతని తరపున శైవాన్ని గొప్ప స్థానంలో నిలిపిందన్నారు. కార్యక్ర మంలో డిఆర్ విజయ్‌కుమార్, రంగన్న, పుల్లారెడ్డి, భీమిరెడ్డి, విక్రమ్‌సిం హారెడ్డి చిరుమల్లిస్వామి, రాజారెడ్డి, బాలరాజునాయుడు, రాము లు, రాజుస్వామి, విజయ్ మోహన్‌రెడ్డి,బ్రహ్మారెడ్డి, వెంక టేశ్వం్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవి, అనిల్, నీరజ్, సత్యన్న యువకులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలు



బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## అధికారులు నీలేందర్ నడక బాధను అర్థం చేసుకోండి..

**వీపనగండ్ల,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు నీలేందర్ గత కొన్ని సంవత్సరాలుగా అధికారులకు మూడు చక్రాల వాహనం కావాలని ఎన్ని సార్లు విన్నవించుకున్న అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని నీలేందర్ వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నో ప్రయోజనకరమైన పథకాలు చేపడుతున్న తరుణంలో నీలేందర్ నడవడానికి మూడు చక్రాల వాహనానికి దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఎక్కడికెళ్లినా కర్ర సహాయంతోనే నడవడం చాలా ఇబ్బందికరంగా ఉందని బాధపడుతున్నాడు.

**దివ్యాంగులకు ప్రభుత్వ చేయూత లభించదా...??**

మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు నీలేందర్(20) ప్రభుత్వ చేయూతలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. చిన్నప్పటి నుంచి కాళ్లు సరిగా లేక నడవలేని స్థితిలో ఉంటూ చదువుపై పట్టుదలతో ఎన్నో ఇబ్బందులకు ఓర్చుకుంటూ వనపర్తి జిల్లా కేంద్రంలో డిగ్రీ చదువుకున్నాడు. నీలేందర్ ఎక్కడికైనా వెళ్లాలంటే చేతి కర్రతో ఇబ్బందులు ఎదుర్కొంటూ పయనం సాగిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రభుత్వపరంగా దివ్యాంగులకు అందిస్తున్న సౌకర్యాలైన మూడు చక్రాల వాహనాన్ని ఇప్పించాలని ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులను వేడుకున్న అతని సమస్య పరిష్కారం కాలేదని నీలేందర్ వాపోయాడు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నీలేందర్ కు మూడు చక్రాల వాహనాన్ని ఇప్పటించి సమస్య పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు.



వికలాంగుడు నీలేందర్

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక అండ..

**శ్రీరంగాపురం,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి అంత్యక్రియలకు శ్రీరంగాపురం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1998-99 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తో టి స్నేహితుడి శనివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం రూ.22వేల ఆర్థిక సహాయం అందించారు. వారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తంఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారంతా చిన్ననాటి స్నేహితులు కలిసిమెలసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాల్లో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి కుటుం బ సభ్యులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బారు ఆంజనేయులు గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉండి శనివారం మృతి చెందాడు. మృతుడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 10వ తరగతి చదువుకున్నాడు. ఈ బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వారికి సహాయం అందించారు. మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్థులు, అతని, కుటుంబ సభ్యులు అభినందించారు.



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న పదో తరగతి బ్యాచ్

## ఘనంగా డిసిసిబి జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి దంపతుల పెళ్లి వేడుకలు

**అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాటికి శ్రీహరి డిసిసి అధ్యక్షులు దంపతుల పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం ముద్దుబిడ్డ పేదల పెన్నిది అలుపెరగని పోరాట యోధుడు ప్రియతమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి దంపతులు కలకాలం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు కట్ట సురేష్‌కుమార్ గుప్తమాజీ సర్పంచ్, గొల్లపల్లి నారాయణ ఎస్సీ ఎల్ జిల్లా నాయకులు, ఎ. రవికుమార్ పట్టణ అధ్యక్షుడు, కె. నాగేందర్, ఎం.శ్రీనివాసులు, మహ్మద్ నూరుద్దిన్ నారాయణపేట మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, జి. రవికుమార్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కల్లూరి గోవర్ధన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మహ్మద్ అబ్దుల్ రహ్మాన్, వాకిటి శ్యామ్, బహదూర్, భూత్పూర్ చెన్నయ్యగౌడ్, కున్సి అన్వర్, సుదర్శన్, ఓబలేష్, బోయ నరసింహ, వేణుగౌడ్, తిరుపతి, నరసింహులు, శ్రీను, జనార్ధన్, మహ్మద్ ఇలియాస్, వాకిటి శేఖర్, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

## తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఛైర్మన్ దంపతులు బిఎస్ కళావతి కేశవ్ పెళ్లిరోజు సందర్భంగా వారి స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఛైర్మన్ దంపతులకు పూలమల, శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్‌చేసి కేక్ తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరో వసంతం నిండిన మీ దాంపత్యం జీవితం సుఖసంతోషాలతో సాగాలని, అనునిత్యం మీ భవిష్యత్తులో ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మీరు ఎప్పుడు సంపూర్ణ ఆయురారోగ్యలతో ఉండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి, శ్రీనివాస్‌లు, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ యూసుఫ్, జములమ్మ, ఆలయ కమిటి డైరెక్టర్ కమ్మరి రాము, పట్టణ టైలర్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ హనీఫ్‌ఖైర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్‌కుమార్, భగీరథ వంశి, కె. బీచుపల్లి జమాన్‌సింగ్, గోనెగండ్ల జగదీష్, వడ్డెకృష్ణ, వీరేష్, నర్సింహా ఆచారి, గాంధీ ఐడియా పరశురామ్, రామకృష్ణ, రాజు, దౌలి రవి, ఉపేంద్ర, అహ్మద్ ముహ్మద్, బిఎస్‌కె యూత్ సభ్యులు మహ్మద్, ఆరిఫ్, సైఫుల్లా, జిషాన్, ఫైజాన్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## వేసవి తీవ్రత దృష్ట ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

**వీపనగండ్ల,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వేసవి తీవ్రత దృష్ట ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నందున ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. అవసరం ఉంటేనే ఇళ్ల నుండిబయటకు రావాలని లేనిచో ఇంట్లోనే ఉండాలని వారు తెలిపారు. ఉపాధిహామీ పనులు చేసే కూలీలు డిహైడ్రేషన్ కి లోను కాకుండా ఎక్కువగా నీళ్ల తీసుకోవాలని ఓఆర్ఎస్ పౌడర్‌తో కలిపిన నీళ్ల తాగాలని అన్నారు. ఇంకా వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందునప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు.



డా.వంశీకృష్ణ

## 24వ తేదీ నుండి 27వరకు డబుల్ బెడ్ రూమ్‌ల అర్జీదారుల విచారణ..

**వనపర్తి రూరల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాల మేరకు నేటి నుండి ఈనెల 27వ తేదీ వరకు వనపర్తి పట్టణంలో గతంలో 33వ వార్డుల వారీగా తీసుకున్నటువంటి 3505 డబుల్ బెడ్ రూమ్ అప్లికేషన్స్ 4రోజులపాటు 20మండల స్థాయి టీంలతో అర్జీల విచారణ చేయబడుతుందని మండల స్థాయి టీంల అర్జీదారుల ఇంటికి విచారణ చేస్తారు కావున దరఖాస్తు చేసిన అర్జిదారులందరు కూడా ఇంటి దగ్గరే ఉండి విచారణ బృందాలకు సరైన సమయంలో ఇచ్చి సహకరించాలని ఎంఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. విచారణ సమయంలో వారు అడిగే వివరాలు అనగా కుటుంబసభ్యులు ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, ఒకవేళ ఎవరైనా దివ్యాంగులు ఉంటే వారి సదరం సర్టిఫికేట్లు సిద్ధంగా ఉంచుకోగలరని ఆయన తెలిపారు. కావున అందరు కూడా విచారణ బృందాలకు తప్పనిసరిగా సరైన వివరాలు సమర్పించి సహకరించాలని ఆయన సూచించారు.

## వీర జవాన్ల మృతికి ఘన నివాళి..



**వనపర్తి రూరల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలోని జమ్మూకాశ్మీర్ లో ఉగ్రదాడిలో మృతి చెందిన వీర జవాన్లకు గ్రామ యువకులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ అధ్యక్షుడు గాంధీ, యూత్ ప్రెసిడెంట్ బి.నరేష్, గణేష్, మహేష్, నవీన్, విజయ్, జయంత్, గిరి. శేఖర్, రవి, నవీన్, రాఘవేంద్ర, మధు, జి.మహేష్, ఉదయ్, మధు, ఎన్టీఆర్ అరవింద్, రాకేష్, బాలకృష్ణ, పవన్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడి బోధనలు ఎప్పటికి ఆదర్శనీయమే...

**-జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**మహాత్మా బసవేశ్వర ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి పిలుపునిచ్చారు. కుల రహిత సమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. ధానం, ధర్మం, సమ సమాజం కోసం పాటుపడిన సామాజిక వేత్త అని పేర్కొన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను అధికారంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు శ్రీధర్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు కే.ఎస్.సురేష్, అధ్యక్షులు రవిశంకర్, కోశాధికారి కే.రాజేష్‌కుమార్, కార్యదర్శి రవిశంకర్, సంఘం పెద్దలు సిద్దయ్య, శ్రీశైలం, బాలు, శివశంకర్ తదితరులు ఉన్నారు.

## బసవేశ్వరుడి బోధనలు ఆదర్శనీయం



**కల్వకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**మహాత్మా బసవేశ్వర ఆలయాలు ఎప్పటికి ఆదర్శనీయమని, కుల రహిత సమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడని మాజీ మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ రాచోటి శ్రీశైలం అన్నారు. ఆదివారం బసవేశ్వరుడి 890వ జయంతి సందర్భంగా పట్టణంలోని కైలాసం గుట్ట వద్ద ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి వీరశైవ సమాజం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధానం, ధర్మం, సమ సమాజ కోసం పాటు పడిన సామాజిక వేత్త అని ఆయన అన్నారు. జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి జయంతి కార్యక్రమాలను నిర్వహించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో వీరశైవలింగాయత్ సమాజ సభ్యులు చంద్రశేఖరప్ప, ఈశ్వర య్య, విశ్వనాథం, శంకరప్ప, శ్రీశైలం, రాజశేఖర్, శ్రీకాంత్, బస్వరాజు, మల్లప్ప, కార్తీక్, నందీశ్వర్, శివరాజు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం:ఎమ్మెల్యే ఆల

**మొదటిపేజీ తరువాయి భాగం...**

సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ తన పాటలతో అలరించారు. మూసాపేట మండలం నుండి భారీ ఎత్తున కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యేలు, ఎంపి ఎద్దుల బండిపై ఆత్మీయ సమ్మేళనం జరుగుతున్న సభా వేదిక దగ్గరకి చేరుకున్నారు.



ఎమ్మెల్యే సతీమణి ఆల మంజులకు మహిళలు బోనాలతో, బొడ్డెమ్మలతో స్వాగతం పలికారు. ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన కార్యకర్తలకు ఎమ్మెల్యే దంపతులు స్వయంగా అన్నం వడ్డించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందు, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపిపి గుపని కళవతి కొండయ్య, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి జమీర్, వైస్ ఎంపిపి రవిందర్‌రెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు చంద్రశేఖర్, శ్రీనివాసులు, సాయిరెడ్డి, అరుణ రఘుపతిరెడ్డి, భాస్కర్‌గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, లలిత, శైలజ ప్రకాష్‌రెడ్డి, నిర్మల కాశీనాథ్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు నక్క ఆంజనేయులు, పల్లవి, సుకన్య, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యాట సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈత సరదా విషాదం కాకూదు..

**తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాలు,**

**చెరువులు, కాల్వలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..**

**పోలీసు వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు,**

**ప్రజాప్రతినిధులు జలశయాల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలి..**

**జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి..**



**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెవలు రావడంతో ఎంతో మంది యువకులు ఎండ వేడి నుండి సేద తీరడానికి ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండడం వలన అందరు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదని ఎస్పీ రక్షిత కె మూర్తి సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలశయాల వద్దకు చెరువులు వద్ద, కాల్వల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు జలశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## కల్వకుర్తి లయన్స్‌క్లబ్‌కు మైల్ స్టోన్ అవార్డు

**కల్వకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ కల్వకుర్తికి మైల్ స్టోన్ అవార్డును అందుకున్నారు. ఆదివారం శంషాబాద్‌లో నిర్వహించిన లయన్స్‌క్లబ్ మల్టిఫుల్ 320 సమావేశంలో అవార్డు లభించిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ పేర్కొన్నారు. క్లబ్ పరిధిలోని 10 జిల్లాల పరిధిలోని సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.



కల్వకుర్తి క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, సభ్యుల చేరికకు ఈ అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. క్లబ్ ఇంటర్నేషనల్ ఏరియా అధికారి లయన్ సునిల్‌కుమార్, విద్యాసాగర్‌రెడ్డి, దీపక్ భట్టాచార్య, గవర్నర్ జూలూరి రఘు చేతుల మీదుగా అవార్డును క్లబ్ కార్యదర్శి లయన్ చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి లయన్ దుగ్గి వెంకటేష్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో మెంబర్షిప్ కమిటీ ఛైర్మన్ గుబ్బ కిషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మహాత్మ భసవేశ్వర 890వ జయంతి వేడుకలు..



**అడ్డాకుల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శివాలయంలో అభిషేకం. బసవ పూజలు వీరశైవ లింగాయతుల, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనుభవ మంటపం ఆధునిక పార్లమెంట్ నిర్మాణకుడు స్త్రీ. పురుషులతో సమానమేనని చాటి చెప్పిన మొదటి స్త్రీ అభ్యుదయ సంఘ సంస్కర్త మూఢ నమ్మకాలు పక్కకు పెట్టి జ్ఞానం వైపు పయనించాలని జగత్‌కి చెప్పిన జగన్ జ్యోతి తన వచాన సాహిత్యం ద్వారా మానవలోకానికి చైతన్యం పరిచిన లోక ఉద్ధారకుడు అంటరాని వారికి గుడిలోకి ప్రవేశం లేని కారణంగా ఈ సుందరమైన మానవదేహ నిర్మాణాన్ని దేవాలయంగా నిర్మించి దేహమే దేవాలయం అని చాటి చెప్పిన సృష్టికారుడు, క్రాంతి వీరుడు చేసే మంచి పనిలో దైవం కొలువై ఉంటుందని పనిమీద నమ్మకం దైవభావం ఉంటే అనితర సాధ్యం కానిది సుసాధ్యం చేయవచ్చునని చాటి చెప్పాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచె చంద్రశేఖర్, వేగనాథ్, ప్రవీణ్, జగ్గన్న, శివ కుమార్, రవి, పాలవాది, శివప్ప, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా బసవేశ్వరుడు జయంతి

**నివాళులర్పించిన 10వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్**

**ఇటిక్యాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యవాది సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడు జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వర్ణ, వర్గ, లింగ భేదాలతో మనుషుల మధ్య తేడా చూపొద్దని సమానత్వ భావనకు పర్యాయపదం బసవేశ్వరుడు అని గొప్ప సంఘ సంస్కర్త ప్రజాస్వామ్య వాది అదేవిధంగా భారతదేశంలో బుద్ధుని తరువాత అంతపెద్ద స్థాయిలో సంఘ సంస్కరణ చేసిన మహాయోధుడని అంతకుమించిన మానవతావాది సకల జనుల సమభావనను లోకానికి అందించిన మహా అద్భుత పండితుడు మహాత్మా బసవేశ్వ రుడు అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఆర్ఐలు రాజారావు, రాజేష్, రమేష్‌బాబు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు కెసిఆర్



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు





భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**మల్దకల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మల్దకల్ మండల పరి ధిలోని మేకల సోంపల్లి గ్రామంలో కమ్యూనిటి హాల్ ని ర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యేకు జడ్పీటిసి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కమ్యూనిటి హాల్ నిర్మాణానికి భూమిపూ జ చేశారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ బడుగు, బలహీన వ ర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్ర వేశపెట్టి నేరుగా ప్రజల లబ్దిపొందే విధంగా కృషి చేయ డం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలు లబ్దిపొందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలు అందుతున్నాయి. రైతుబంధు, రైతులకు 24 గంటల కరెంటు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇంటిం టికి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల కో ఆప్షన్ మెంబర్ హైదర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు త్యం రెడ్డి, తూంకృష్ణరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, చక్రధర్‌రెడ్డి, రమేష రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరెందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, మధునా యకి, ప్రభాకర్, శివ, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను పాలకులు పెంచిపోషిస్తున్నారు..

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం పార్టీ పట్టణ సభ్యులకు రాకకీయ శిక్షణ తరగతులు సీపీఎం పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు శాస్త్రీయ ఆలోచన అనే అంశంపై బోధించారు. సీసీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ రాజకీయాలు, మతోన్మాదా ప్రమాదం సీపీఎం విశిష్టతపై క్లాస్ బోధించారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఘనమ్మకాలను వ్యతిరేకించాలని నేటికి మూఘ విశ్వాసాలు పెంచుతున్నారని, సైన్స్ శాస్త్ర విజ్ఞాన పెరగాలని నేటి సమాజంలో రుగ్మతలలు, చేతబడులు తదితర అంశాలు ఇప్పటికి ప్రజలు పమ్ముతున్నారని ఇప్పటికి వాటిని పాలకులు పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ప్రతి మనిషి భౌతిక వాదిగ జీవిస్తున్నారని ఆచరణలో, భౌతిక వాదిగ ఉంటూ భావాలు ఊహలోకంలో ఉంటున్నాయని ఆచరణాత్మకంగా ప్రతి మనిషి ఆలోచించాలని వివరించారు. బీజేపీ మతోన్మాదం పెరుగుతుందని, రెండు తలల నాగుపాయులుగా ఒకటి పేదలను కొట్టి పెద్దలు చేసే కార్పోరేటు ధనవంతులకు దేశ సంపదలను పెంచి పోషిస్తుందని అన్నారు. ప్రమాదాన్ని గుర్తించి మసులుకోవాలని లేకపోతే మతోన్మాదం మొదట మన కళ్లను పీకి అందులోను చేస్తుందని, గుడ్డివాళ్లను చేస్తుందని, తరువాత మెదడు పీకి అవివేకులను చేస్తుందని, తరువాత హృదయాలను పీకి క్రూరులుగా మారుస్తుందని, ఆ తరువాత నరబలి కోరుకుంటుందని, మన పిల్లల కండ్లు, గుండె, మెదడును మతోన్మాదం నోటికి చిక్కకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షణ తరగుతుల్లో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పరమేశ్వర చారి, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బీసన్న, జి.బాలస్వామి మహేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




రాజకీయ శిక్షణ తరగుతుల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు

## దైవ స్వరూపుడు బసవేశ్వరుడి 890వ జయంతి వేడుకలు..

**వనపర్తిటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల టీజేఏసీ ఆధ్వర్యంలో విశ్వగురువు బసవేశ్వరుని 890వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజా రామ్ ప్రకాష్ మాట్లాడుతూ వీరశైవ సంప్రదాయాన్ని మహాజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన, గొప్ప శైవ భక్తుడు బసవేశ్వరుడు లింగాయత ధర్మం సృష్టికర్త మహాత్మ బసవేశ్వరుడు అని అన్నారు. కుల, మత, వర్ణ, వర్గ వ్యవస్థను రూపుమాపడం స్త్రీ, పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయ వాది, స్త్రీ, పురుష బాల్య వివాహాలు సతీసహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆ మహాత్ముడు ఆనాడు కృషి చేశాడని అన్నారు. బసవేశ్వరుని ప్రవచనాలను స్ఫూర్తిగా తీసుకొని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, భక్త కబీరు సంతు రవి దాస్, నారాయణ గురు బాబా సాహెబ్ అంబేద్కర్ లు పాటించారు. కావున మనందరం కులమతవర్గవర్ణ భాష భేదం లేకుండా మనుషులందరం మానవత్వంతో ఎదగాలని మహనీయులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి గాయకుడు విబూది ఈశ్వర్, కళాకారుడు నందిమల్ల దప్పు నాగరాజు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగవుల వెంకటస్వామి, మండ్ల దేవన్న నాయుడు, వీరశైవ లింగాయత్ సంఘం పట్టణ అధ్యక్షుడు మహేశ్వరం లింగాయత్, మల్లికార్జునయ్య, శివ ప్రసాద్, విశ్వనాథం, వీరభద్రయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన కెసిఆర్ ప్రభుత్వం..

**విద్యార్థుల కనీస వసతులు కల్పించని కెసిఆర్ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా**

**బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి బొదిగెలి శ్రీనివాస్**

**మక్తల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యా వ్యవస్థను కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం మరికల్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కొరకు పరీక్షకు హాజరైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బిఎస్పీ ఆధ్వర్యంలో మంచి నీటి వసతి ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ పేరుతో వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం నీటి వసతి కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. పేదవిద్యార్థులు చదువుకోవడం కెసిఆర్ ప్రభుత్వానికి ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్ రాజకీయ ఆర్భాటాలకు వందల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఖర్చు పెడుతూ, రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసేందుకు కెసిఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల జీవితాలకు, పేదల జీవితాలను మార్చే పార్టీ కేవలం బీఎస్పీ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా ఇంఛార్జి వెంకటేష్ ముదిరాజ్, బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కెవి నర్సింహ, బీఎస్పీ నాయకులు వెంకట్‌రాములు, గుండు వెంకటేష్, అశోక్, నరసింహ, కృష్ణ, పుత్రకుమార్, బాలచంర్, డి. ప్రహ్లాద్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**-1965 నుంచి 2022 సంవత్సరం పూర్వ విద్యార్థుల కలయిక**

**-అనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు**

**వెల్దండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1965 నుంచి 2022 సంవత్సరం వరకు ఎస్సెస్సీ పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల కలయికకు విచ్చేసి తమ సంతోషాలను, అనుభూతులను, అనుభవాలను ఒకరికొకరితో పంచుకున్నారు. ఎన్నో సంవత్సరాల విద్యార్థులకు ఆ ఆత్మీయ సమ్మేళనం అపూర్వఘట్టంగా నిలిచింది. స్వాతంత్ర సమరయోధులు, వెల్దండ తొలి సర్పంచ్ స్వర్గీయ బిక్కుమండ్ల ముత్యాలు తన వ్యవసాయ భూమిని పాఠశాలకు కేటాయించి ఎందరో విద్యార్థులకు ఆ పాఠశాల బంగారు భవిష్యత్తును అందించింది. చిన్న, పెద్ద తారతామ్యలను మరిచి ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకుంటూ మనందరం పూర్వ విద్యార్థులమనే భావన నెలకొందన్నారు. ఒక్కో బ్యాచ్ విద్యార్థులు వేధికపైకి చేరుకొని పాఠశాలలో గడిపన క్షణాలు, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాలను నేమరువేసుకున్నారు. తాత, కుమారుడు, మనవుడు ఒక వేధికపై పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం ఎంతో ఆనంద దాయకంగా ఉందన్నారు. అనాటి ఉపాధ్యాయులు బచ్చిరెడ్డి, యాదగిరాచార్య, రుక్మాంగధరెడ్డి, బాలయ్యలను గుర్తు చేసుకొని సమ్మేళనానికి విచ్చేసిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, చిందం కృష్ణయ్య, ఏఎస్పీ శ్రీనివాసులు, అల్వాల్‌రెడ్డి, నిర్వాహకులు నిరంజన్, కేశవులు, ఎస్.శ్రీనివాస్, శిశుపాల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, వేణుగోపాలాచారి, విజయేందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, విష్ణుసాగర్, పుల్లయ్య, రామాచారి, శ్రీనివాస్‌తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

## ఛలో పాలమూరు..

**25న జరిగే నిరుద్యోగ మార్చ్‌కు వేలాదిగా తరలిరండి**



**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** యోజకవర్గంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కర్నెస్వామి ఆధ్వర్యంలో ఈనెల 25న పాలమూరులో నిర్వహించబోయే నిరుద్యోగ మార్చ్ పోస్టర్ ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వల్ల రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగ యువకుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. వారి తరపున రాష్ట్ర బిజెపి శాఖ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి పలురకాల డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి బల్‌రాంరెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బిజెవైఎంజిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్, మల్లేష్, శేఖర్, శ్రీనివాస్, జావిద్ పాల్గొన్నారు.

## హజ్రత్ మసూన్ వలి బాబా దర్గాలో ఎస్పీ ప్రార్థనలు..



**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు నారాయణపేట జిల్లా కేంద్రంలోని హజ్రత్ మసూమ్‌వలీ బాబా దర్గాను దర్శించుకున్నారు. అనంతరం ఎస్పీ ఉర్సుకు సంబంధించి స్థానిక అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయమని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్పీతో పాటు సిఐ రవిబాబు, ఎస్‌బి సిఐ రామ్‌లాల్, పోలీస్ అధికారులు, ముస్లిం మత పెద్దలు ఉన్నారు.

## కొట్ర గ్రామ సర్పంచ్ తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్సీ

**వెల్దండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర్ తండ్రిని, వార్డు సభ్యులు విష్ణువర్ధన్‌రావులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వేర్వురుగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, కేశమల్ల కృష్ణ, ఎంపీటీసీ రాములు, రాజుచారి, సురేందర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి పాదయాత్రగా తరలిన గ్రామస్తులు



**మూసపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అచ్చాయిపల్లి స్టేజీ సమీపంలో విభాసీడ్స్ దగ్గర ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండల ఎస్పీసెల్ ప్రచార కార్యదర్శి దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో సంకల్‌మద్ది గ్రామస్తులు గ్రామం నుండి 44వ జాతీయ రహదారి నుండి సభాస్థలికి పాదయాత్రగా గ్రామస్తులు తరలారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వరూప, బాల్‌రాజ్, ఉపసర్పంచ్ కోట్లరవి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహెందర్, ప్రతాప్, రజనీకాంత్, సంజీవ, చెన్నరాయుడు, మాల తిరుమలేష్, మాల రమేష్, కర్ణసాగర్, కుమార్, మహిళలు, పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ సేవలు ఆమోఘం...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు ఆమోఘమని బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ కొనియాడారు. ఆదివారం తలకొండ పల్లి జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్‌ను వారి స్వగృహంలో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు వెంకటేష్‌ను ఆయన అభినందించారు.



## ఉద్యోగులకు ఆటవిడుపు అవసరం..

**ఏపీజీవీబీ ఉమ్మడి జిల్లా ఉద్యోగులకు క్రికెట్ పోటీలు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** ఎప్పుడు పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులకు సంవత్సరానికి ఒక్క సారైనా ఆటవిడుపు కల్పించాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ్ వికాస్ బ్యాం బ్యాంక్ రీజినల్ మేనేజర్ జి సుభాష్ అన్నారు.మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏపీజీవీబీ 50బ్రాంచ్ కార్యాలయాల ఉద్యోగులకు రెండు రోజులపాటు పిల్లలమర్రి రోడ్డులోని జిల్లా క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో మహబూబ్‌నగర్ జట్టు గెలుపొందగా, నారాయణపేట జట్టు రన్నర్‌గా నిలిచింది. గెలుపోటములు సహజమని, క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని ఉద్యోగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ కే శ్రీనివాస్,సీనియర్ మేనేజర్ ఎం గోపాల్ , యూనియన్ రీజినల్ కార్యదర్శి వీరేశ్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**వెల్దండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్, కంటోనిపల్లి గ్రామాలకు చెందిన శ్యామలమ్మ, రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ఆదివారం పరామర్శించి కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. రాములు కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. పోచమ్మగడ్డతాండకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న విమల్‌నాయక్‌ను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, నాయకులు పర్వత్‌రెడ్డి, శేఖర్, మట్ట వెంకటయ్యగౌడ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, గోపాల్‌నాయక్, బాలస్వామిగౌడ్, వెంకటయ్య, శ్రీకాంత్‌నాయక్, రామునాయక్ తదితరులు ఉన్నారు.



## బూత్ కమిటీ ద్వారా ఎంతో ఉపయోగపడుతుంది..

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని కుమ్మరి వీధి బూత్ నెంబర్ 142లో బూత్ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో 142 బూత్ కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ కమిటీ ఇంచార్జిగా జిల్లా బీజేపీ కార్యదర్శి బి.పరుశురాం మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథ కాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బూత్ కమి టీ ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి చిత్తూర్ ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, బీజేపీ సీని యర్ నాయకులు బి.కొండన్న, ఎస్.శ్రీనివాసులు, ఎన్.రవి, నరేందర్, బూత్ అధ్యక్షుడు జి.లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎల్.బాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పాలమూరు నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి...

**అమరచింత,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** అమరచింత మండల గ్రామాల్లోని కార్యకర్తలు, నిరుద్యోగులు ఈనెల 25న పాలమూరులో నిర్వహించబోయే నిరుద్యోగ మార్చ్ ని విజయవంతం చేయాలని బీజే పీ మండల అధ్యక్షుడు కురవ హరీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీ ఎస్‌సీ పేపర్ లీకేజీ వల్ల రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగ యువకులు జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి అని అన్నారు. వారి తరుపున రాష్ట్ర బీజేపీశాఖ పోరాటానికి పిలుపునిచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి పలు రకాల డిమాండ్‌లు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కేటీఆర్ ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ నీ పూర్తి ప్రక్షాళన చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ లీకేజీ కి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల కోసం ఏర్పాటు చేసిన ఈ నిరుద్యోగ మార్చ్ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు.

## జనం కోసం గోపాల్‌రెడ్డి పోరాటం ఆదర్శప్రాయం..

**అమరచింత,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రజల కోసం కామ్రేడ్ ఎన్.గోపాల్ రెడ్డి పోరాటం భవిష్యత్తు తరాలకు ఆదర్శ ప్రాయమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్‌లు కొనియాడారు. ఆది వారం అమరచింత మండలం కొంకనోనిపల్లిలో ఆయన స్మారక స్థూపం వద్ద 7వ వర్ధంతి సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూ లమాల వేసి నివాళి అర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పోరాటం ఫలితంగా గ్రామంలో 15మంది కి ప్రభుత్వ భూమి పట్టాలు వచ్చాయని. పలువురికి ఇళ్ల స్థలాలు దక్కాయన్నారు. వార్డు మెంబర్‌గా ప్రజలకు సేవలందించారని. కొనసాగింపు గా ఆయన భార్య వార్డు మెంబర్ గా గెలిచి పని చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం పనిచేసే వారు జనం గుండెల్లో ఉంటారని అన్నారు. కమ్యూనిస్టుగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమ న్నారు. ఆయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి, కృష్ణయ్య, బాలరాజు,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**వనపర్తి రూరల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని వెంకటాపురం గ్రామంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు ఎద్దుల దేవేందర్ నాయుడు, వనపర్తి బీజేపీ మండల అధ్యక్షుడు కందిరీగతాండ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బూత్ స్వశక్తి అభియాన్ కమిటీని వెంకటాపురం గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర బీజేపీ పార్టీ తెలంగాణ ప్రభుత్వ పనితీరు ద్వారా నిరుద్యోగులకు జరిగిన అన్యాయాల మీద, పేపర్ లీకేజీలు, అనేక రకాల పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్ అయినటువంటి బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈనెల 25న మహబూబ్‌నగర్ లో మధ్యాహ్నం 3గంటలకు జరిగే నిరుద్యోగ మార్చ్ కార్యక్రామానికి వెంకటాపురం నిరుద్యోగులలు నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి పెద్దఎత్తున కదలిరావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, అంకూర్ గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జీ రాజేందర్, 82వ బూత్ స్వశక్తి కిరణ్, అధ్యక్షుడు రంజిత్ కుమార్ రెడ్డి, నరేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## త్రైతగ్రంథ ప్రదర్శన

**మక్తల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదికకు చెందిన మక్తల్ కమిటి వారి ఆధ్వ ర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం సాంద్ర సింధు వేదం సారాంశ గ్రంథాలను ప్రచారం చేశా రు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీ శ్వరులు మాట్లాడుతూ రచించిన ఆధ్యా త్మిక త్రైవ సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరాలు తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందన్నారు. భగవద్గీతలో ని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయం లో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి ప్రజల మధ్య లో ఉన్న అసమాతనలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒకకడేనని ప్రజలలో దైవభక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటి అధ్యక్షుడు సభ్యులు ఈశ్వరయ్య, కృష్ణయ్య, ఉట్కూర్ గోపాల్, రమేష్,సుధాకర్,ఎడివెల్లి బాలనరసింహు లు,లక్ష్మి,విజయలక్ష్మి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగనే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ

**-జిల్లెల్ల గ్రామంలోయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా హత్ సే హత్ జోడో కార్యక్రమం**

**కల్వకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రవి, శ్రీహరిల ఆధ్వర్యంలో గ్రామంలో హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హత్ సే హత్ జోడో కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా కాయితీ విజ య్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, జాబ్ క్యాలెండర్, సిలిండర్ రూ.500కే ఇస్తామని తెలిపారు. అమరుల బలిదానం మీద అధికారంలోకి వచ్చినటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వ హామీ లన్ని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ ఇచ్చి ఈ ప్రాంతానికి నీరందించకుండా ఎండబెట్టారన్నారు.

# పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం..

**బిజెపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న పెద్దల పిల్లలను ప్రభుత్వ రంగ ఉన్నత స్థాయి పోస్టుల్లో ఉంచేందుకు ప్రశ్నా పత్రాల లీకేజీ చేశారని ఆయన ఆరోపించారు. ఆస్ట్రేలియా నుంచి అమెరికా నుంచి వచ్చి పరీక్షలు రాసి వెళ్లారని వారికి లుక్ అవుట్ నోటీసు జారీ చేశామని పోలీసులు చెబుతున్నారని వారన్నారు. దీన్ని బట్టే మనకు ఏ మేరకు ప్రశ్నా పత్రాల లీకేజీ జరిగిందని అర్థం అవుతుందన్నారు. నిరుద్యోగుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బిజెపి ప్రశ్నిస్తుందన్నారు. ఇది కేవలం బిజెపి పార్టీకి సంబంధించిది కాదని యావత్ తెలంగాణ పార్టీకి సంబంధించింది కాదని యావత్ తెలంగాణ ప్రజల



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి

ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం అని తెలిపారు. మైనార్టీలకు ఉద్యోగాల్లో, ఉపాధి కల్పనలో నాలుగుశాతం రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించాల్సి ఉందని, ఈ రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు రాని మైనార్టీ సోదరులు కూడా ఈ నిరుద్యోగ మార్చిలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తుంటే జర్నలిస్టులను, ప్రతిపక్ష పార్టీల నాయకులపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల సమస్యలను తెలిపేందుకు ధర్నా చౌక్ లేకుండా చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు లేక ఆత్మహత్యలే శరణ్యంగా మారాయన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, నాయకులు ఎన్‌పి వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, మిలియన్ మార్చ్ రాష్ట్ర కమిటి సభ్యులు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు దరువు ఎల్లన్న, పుల్ల రవియాదవ్, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, కౌన్సిలర్ చిన్న వీరయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, వీహెచ్‌పి భజరంగ్‌దళ్, కెజిబివి పాల్గొన్నారు.

# అట్టహాసంగా అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకలు..

**గులాబీమయమైన జడ్చర్ల, రాజాపూర్ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జడ్చర్ల నాయకులు



అభిమన్యురెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** దొడ్లపల్లి ఎంపిటిసి, టిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వందలాది అభిమానులు పార్టీ శ్రేణుల నడుమ జన్మదినవేడుకలు జరుపుకున్నారు. రాజాపూర్ మండ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి నాయకులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. ఈసందర్భంగా జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అభిమన్యురెడ్డికి కేక్ తినిపించారు. అభిమన్యురెడ్డిని పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అభిమన్యురెడ్డి యువసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కింద వికలాంగులకు స్కూటీలు పంపిణీ చేశారు.

# ఏసిఎఫ్ టిబి సర్వేలు చేయండి..

**అలంపూర్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** రాజోలి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు,వైద్య ఆరోగ్య సిబ్బంది అందరు ఎసిఎఫ్ (అక్టింగ్ కేసు ఫైండింగ్) టిబి సర్వేలు చేయాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్ తెలిపారు.ప్రతి రోజు ఇంటింటికి తిరిగి క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించడానికి ఇంటింటికి తిరిగి టిబి సర్వేలు చేయాలని, లక్షణాలు ఉన్న వారికి వెంటనే గళ్ల డబ్బాలు ఇవ్వాలని అన్నారు. దగ్గు, జ్వరం, ఆయాసం, తలనొప్పి, బరువుతగ్గడం తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారి వివరాలు నమోదు చేయాలని ఆయన అన్నారు. వారికి మాత్రమే స్పుకటమ్ కప్స్ ఇవ్వాలని, వారి నుండి గళ్లను సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని ఆయన అన్నారు. గళ్ల పరీక్షలలో పాజిటివ్ రిపోర్టు వచ్చిన తరువాత ఆ టిబి రోగిని ఆసుపత్రికి పిలిపించి 6 నెలల వరకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవాలని,అప్పుడే వారు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా, క్షేమంగా ఉంటారని ఆయన అన్నారు. పౌష్టికాహారం కొరకు ప్రభుత్వం ప్రతి నెల రూ. 500ల చొప్పున 6 నెలల వరకు 3 వేలు వారి బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని అన్నారు. అందుకుగాను టిబి రోగి ఆధార్‌కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీ ఇవ్వాలని అన్నారు. టిబిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్ చెప్పారు.

## భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



భీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని 6వ వార్డు బిసి కాలనీకి చెందిన చాకలి జంబులప్ప ప్రమాదవశాత్తు చనిపోయిన తెరాస కార్యకర్తకు సంబంధించి పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల చెక్కును వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు తమ పార్టీ ఎల్లప్పుడు అండదండలు ఉంటాయని ప్రమాదవశాత్తు చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు పెద్దన్నలాగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం కమిటి ఎన్నిక



ఫోరం కమిటికి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**మక్తల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు జిల్లా కమిటి ఉపాధ్యక్షులు జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ నియోజకవర్గ దళిత జర్నలిస్టు ఫోరం కమిటిని ఎన్నుకునేందుకు మక్తల్ నియోజకవర్గంలోని దళిత జర్నలిస్టులు సమావేశమై చర్చలు జరిపి అందరి అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా నియోజకవర్గ దళిత జర్నలిస్టుల ఫోరం కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు అందాల్సిన ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నుండి అందేవిధంగా కృషి చేస్తానన్నారు. అధ్యక్షులుగా భానుచందర్, అధ్యక్షులుగా బాలరాజు, ప్రధాన కార్యదర్శులుగా బాల్‌దాస్, కతలప్ప, సహాయ కార్యదర్శిగా జీవన్, కోశాధికారిగా దినేష్, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, రాజు, బాలరాజు, పి. రాఘవేంద్ర, తిమ్మప్ప, చెన్నరాయుడు, దేవేందర్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఏవో కుటుంబానికి ఎంపీ మన్నె పరామర్శ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండ్లగేరికి చెందిన రిటైర్డ్ ఏవో ప్రభాకర్ కుమారుడు శ్రావణ్ జూరాల ప్రాజెక్టులో ఈతకు వెళ్లి ఎగువ నుంచి నీటి ఉధృతిని గల్లంతై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ప్రభాకర్ ఇంటికి వెళ్లి శ్రావణ్



ప్రభాకర్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతున్న ఎంపీ మన్నె

పార్థీవదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పట్టణంలోని నాయకులు, అధికారులు వందలాదిగా ప్రభాకర్ ఇంటికి చేరుకొని శ్రవణ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రభాకర్‌ను పరామర్శించి కుటుంబానికి సానుభూతి ప్రకటించి మనోధైర్యం చెప్పారు.

## పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా గుండురాజు ఎన్నిక

**నవాబ్‌పేట,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలానికి చెందిన గుండురాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావు హైదరాబాదులోని పద్మశాలి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. రాజు చేసిన సమాజ సేవ కార్యక్రమాలు గుర్తించి బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్న రాజుకు రాష్ట్రకమిటీలో అవకాశం కల్పించారని అన్నారు. రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పించి నందుకు రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపి వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ రమణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజు ఎంపిక పట్ల జిల్లా, మండల, గ్రామ ప్రజలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన రాజును సన్మానిస్తున్న దృశ్యం

## నేడు మండలానికి మంత్రి రాక..

**పెద్దమందడి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నేడు మండల కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రానున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేణు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం రెండో విడతలో భాగంగా మధ్యాహ్నం 2గంటలకు దొడగుంటపల్లి, 2.30గంటలకు మోజర్ల, 2.45గంటలకు మద్దిగట్ల, 3గంటలకు మద్దిగట్ల, 3.30గంటలకు గట్లకానాపురం, 4గంటలకు వెల్టూరు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి మంత్రి వస్తున్నారని ఆయన తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తేజ కన్వెన్షన్‌కు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వెళ్తున్న క్రమంలో కారు, బైక్ ప్రమాదానికి గురయ్యాయి. ప్రమాదంలో జిల్లా కేంద్రానికి చెందిన శివుడు తీవ్రంగా గాయపడటంతో అది చూసిన ఎమ్మెల్యే వెంటనే కారు దిగి ప్రమాదంలో గాయపడిన శివుడుని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అతనికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రికి ఫోన్ చేసి ఎమ్మెల్యే సూచించారు. ప్రమాదంలో గాయపడిన శివుడిని ఆసుపత్రికి తరలించడంతో ఎమ్మెల్యే మానవత్వం చాటుకున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష



**ఇటిక్యాల,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం 5వ తరగతిలో చేరేందుకు కొనసాగిన అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ తిరుపతయ్య తెలిపారు. మొత్తం 450 మంది విద్యార్థులకు గాను 426 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రిన్సిపల్ తిరుపతయ్య, డిపార్టుమెంటల్ అధికారిగా శ్రీనివాసులు, పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహించారు.

## ఈనెల 25 నుండి సమ్మెలో విద్యుత్ ఉద్యోగులు..

**ట్రాన్స్‌కో ఉమ్మడి జిల్లా హెచ్-82 జిల్లా అధ్యక్షుడు బి.శరత్ కుమార్**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఈనెల 25నుండి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నట్లు ట్రాన్స్‌కో ఉమ్మడి జిల్లా హెచ్-82 జిల్లా అధ్యక్షుడు బి.శరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీఈయు హెచ్-82 ఆధ్వర్యంలో ఆర్టిజన్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 25వ తేదీ ఉదయం 8గంటల నుండి అన్ని విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయాల ముందు ఆర్టిజన్లు సమ్మెలో పాల్గొనాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ సమ్మెలో పాల్గొని విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హక్కులను సాధించుకునేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అలంపూర్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అబ్రహాం హాజరయ్యా రు. వడ్డేపల్లి మున్సి పాలిటీలో పైపాడులో ఆకెపోగు నాగరాజు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ మహేష్, రాజు, పాస్టర్ తదితరులుపాల్గొన్నారు.

